GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 11 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# వేలిముద్రలకు సెలవిక

- ఇక నుంచి ముఖ గుర్తింపుతో పింఛన్ల పంపిణీకి సన్నాహాలు
- పింఛన్‌దారులకు ప్రభుత్వం చేయూత
- ప్రత్యేక యాప్‌ను రూపొందించిన సెర్ప్

2లో

ప్రభుత్వం పేదలతోపాటు పలు చేతివృత్తిదారుల కు పింఛన్లను పంపిణీ చేస్తోంది. అయితే వయ స్సు మీద పడటంతో వృద్ధుల వేళ్లు మడతలు పడతాయి. దీంతో వేళ్లపై ఉండే గీతలను ఫింగర్ ప్రింట్ స్కానర్లు గుర్తించడంలేదు. ఫలితంగా కొన్నేళ్లుగా చాలామంది వయో వృద్ధులు సకాలంలో పింఛన్లు పొందలేక తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. వేలి ముద్రలు సరిగా నమోదు కాకపోవడంతో ఫించన్ చెల్లింపులోనూ సమస్యలు ఎదురవుతున్నాయి. మరోవైపు మృతి చెందిన లబ్ధిదారుల పేర్లను తొలగించకుండా పింఛన్లు స్వాహా చేస్తున్నట్లు ఆరోపణ లు వచ్చాయి. ఈనేపథ్యంలో ప్రభుత్వం పింఛన్ల పంపిణీపై కొత్త నిర్ణయాన్ని తీసుకుంటోంది.

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం

**పకడ్బందీగా సంస్థాగత నియామకాలు**

**యువకులకూ ప్రాధాన్యత కల్పిస్తాం**

**సిడబ్ల్యూసి ఆహ్వానితులు చల్లా వంశీ చంద్ రెడ్డి**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందని అందరికీ సమన్యాయమే కాంగ్రెస్ ప్రధాన సిద్ధాంతమని సిడబ్ల్యూసి శాశ్వత ఆహ్వానితులు, మాజీ ఏఐసీసీ కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు ప్రతి పోలింగ్ బూత్లో కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. పోలింగ్ స్థాయిలో పోలింగ్ బూత్ కమిటీ, గ్రామ శాఖ, మండల శాఖ,జిల్లా శాఖ అన్ని స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసుకొని ఈ కమిటీలను బలోపేతం చేయబోతున్నామని అన్నారు.

మిగతా 9లో

# పార్ట్‌టైమ్ పేరుతో భారీ మోసాలు

**బలవన్మరణాలకు పాల్పడుతున్న బాధితులు**

**నాడు లోన్‌యాప్‌ల కట్టడి**

**నేడు పోలీసులకు ఏమైంది?**

**ఖాతాదారుల అరెస్ట్‌తో సరిపెట్టేస్తున్న వైనం**

**సూత్రధారుల కోసం కనీస ప్రయత్నాలు నిల్**

**ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ప్రభుత్వం**

10లో

# వాకింగ్ ట్రాక్ పనులపై అధికారులతో సమీక్ష

**మిర్యాలగూడ, జూలై 10 (క్రైమ్ మిర్రర్):** మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపులో ఉన్న రాజీవ్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. గురువారం స్టేడియాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..వాకింగ్ ట్రాక్ నిర్మాణం చాలా కాలంగా ఆలస్యమవుతోంది. ఇకపై ఆలస్యం ఉండకూడదు. అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలి అని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గతంలో మున్సిపల్ కౌన్సిల్ కోటి రూపాయల వ్యయంతో ఈ ట్రాక్ నిర్మాణం పై తీర్మానం చేసినప్పటికీ, కార్యరూపం దాల్చకపోవడంతో ప్రజల్లో నిరాశ నెలకొంది.



అయితే కలెక్టర్ తాజా అధికారిక పర్యటనతో పనులు ఊపందుకునే అవకాశముంది. ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అక్బర్ అలీ, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, ఎఇ నవీన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# వేలిముద్రలకు సెలవిక

ప్రభుత్వం పేదలతోపాటు పలు చేతివృత్తిదారుల కు పింఛన్లను పంపిణీ చేస్తోంది. అయితే వయ స్సు మీద పడటంతో వృద్ధుల వేళ్ల మడతలు పడతాయి. దీంతో వేళ్లపై ఉండే గీతలను ఫింగర్ ప్రింట్ స్కానర్లు గుర్తించడంలేదు. ఫలితంగా కొన్నేళ్లుగా చాలామంది వయో వృద్ధులు సకాలంలో పింఛన్లు పొందలేక తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. వేలి ముద్రలు సరిగా నమోదు కాకపోవడంతో ఫించన్ చెల్లింపులోనూ సమస్యలు ఎదురవుతున్నాయి. మరోవైపు మృతి చెందిన లబ్దిదారుల పేర్లను తొలగించకుండా పింఛన్లు స్వాహా చేస్తున్నట్లు ఆరోపణ లు వచ్చాయి. ఈనేపథ్యంలో ప్రభుత్వం పింఛన్ల పంపిణీపై కొత్త నిర్ణయాన్ని తీసుకుంటోంది. పింఛన్‌దారులకు మేలు చేకూరేలా చర్యలు చేపడుతోంది. జిల్లాలో మొత్తం 17 మండలాలు, 428 గ్రా మపంచాయతీలు, ఆరు మునిసిపాలిటీల్లో మొత్తం 99,402 పింఛన్‌దారులు ఉన్నారు. అన్నిచోట్ల కూడా పింఛన్‌దారులకు స్కానర్ల సమస్య నెలకొంది. గ్రామ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో ఫేస్ రికగ్నేషన్ (ముఖ గుర్తింపు) ఆధారిత పింఛన్ పంపిణీకోసం ప్రత్యేక మొబైల్ యాప్‌కు రూపకల్పన చేసింది. ఈ మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు తగిన శిక్షణను అందించి, పింఛన్లను వేలిముద్రతో పనిలేకుండా ముఖాన్ని యాప్ గుర్తిస్తుంది. ఎలాంటి ఇబ్బందుల్లేకుండా పింఛన్లు పొందవచ్చు. మృతి చెందినవారు, వలస వెళ్లిన వారి పూర్తి వివరాలు కూడా తెలిపిపోతుంది. వారి పింఛన్లు కూడా పక్కదారి పట్టే అవకాశం లేదని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నెల నుంచే ముఖ ఆధారిత పింఛన్ పంపిణీ అమలుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వం ఫేస్ రికగ్నేషన్ ఆధారిత పింఛన్లు పంపిణీపై కసరత్తు చేస్తుండటంతో, యాప్ పనితీరు పై మొదటగా ఉన్నతా?ధికారులకు శిక్షణను పూర్తిచేసింది. జిల్లాస్థాయిలో డీఆర్‌డీఏ, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, తపాలా శాఖ అధికారులు, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ప్రత్యేక యాప్ అందుబాటులోకి వచ్చేలోగా పింఛన్‌దారుల సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండాలని సూచిస్తున్నారు. పట్టణాలు, గ్రామాల్లో మృతిచెందిన పింఛన్‌దారుల స్థానంలో వారి భార్యలకు అవకాశం కల్పిచేందుకు చర్యలు తీసుకోనున్నారు. వలస వెళ్లి మూడునెలలుగా పింఛన్ తీసుకోని లబ్ధిదారులు, మృతి చెందిన లబ్ధిదారుల పేర్లు తొలగించడం, సాంకేతిక సమస్యలతో నిలిచిపోయిన వాటిని పరిష్కరించడం, రెగ్యులర్ పింఛన్‌దారుల వివరాలు గుర్తించాలని సూచిస్తున్నారు. కొత్తగా అర్హులైన పింఛన్‌దారుల వివరాలు నమోదు చేసుకున్నట్లయి తే ప్రభుత్వం అనుమతిచ్చిన వెంటనే చెలించేందు కు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ ఫేస్ రికగ్నేషన్ ఆధారిత పింఛన్ల పంపిణీతో సిబ్బందికి పని సులువుకానుంది. గురువారం సూర్యపేట జిల్లాలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. వారం రోజుల్లోగా జిల్లాలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రభుత్వం పింఛన్‌దారులకు ఫేస్ రికగ్నేషన్ ఆధారితంగా ఇచ్చేందుకు ప్రభు త్వం సన్నాహాలు చేస్తుందని, ప్రస్తుతం శిక్షణలు ఇస్తున్నట్లు డీఆర్డీవో కె.నాగిరెడ్డి వెల్లడించారు. పింఛన్ల పంపిణీలో చాలా మందికి సమస్యలు ఎదురవుతున్నాయి. జిల్లాలో చేయూత పథకం కింద వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు, కల్లుగీత, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు మొత్తం 99,402మంది లబ్ధిదారులు పింఛ న్లు పొందుతున్నారు. వృద్ధుల వేలిముద్రలు ఫింగర్‌ప్రింట్ స్కానర్లు గుర్తించడంలేదు. దీంతో గ్రామాలు, పట్టణాల్లో వృద్ధులు పింఛన్లు పొందేందుకు నాలుగైదు సార్లు స్కాన్ చేయాల్సి వస్తుంది.

## తప్పులన్నీ బిఆర్ఎస్ చేసి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని ప్రజలు గమనించాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. గురువారం విలేఖరులకు అందిజేసిన ఒక ప్రకటనలో పాండురంగా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పోరాటాన్ని ప్రజలు గమనించాలని బిఆర్ఎస్ అధికారంలో వుండగా కృష్ణా జలాల్లో తెలంగాణకు 36 శాతం చాలని, ఏపికి 64 శాతం తీసుకోవచ్చు అంటూ బిఆర్ఎస్ అధినేత నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణకు ద్రోహం చేసారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి ఉంటే, కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు మరింత ఎక్కువ వాటా వచ్చేదని, తెలంగాణకు అదనంగా 220 టిఎంసిల నీటి వినియోగం పెరిగేది. కమీషన్ల కక్కుర్తితో కాళేశ్వరం పేరుతో కూళేశ్వరం నిర్మాణం చేసి లక్ష కోట్ల ప్రజా దన్నాన్ని దుర్వినియోగం చేసి దుర్మార్గంగా మాట్లాడుతున్నారని, తప్పులన్నీ బిఆర్ఎస్ చేసి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమని బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలను,తప్పుడు ప్రచారాలను ప్రజలు గ్రహించాలని పాండురంగా రెడ్డి కోరారు.?



## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**నారాయణపురం, జూలై 10(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏలే పురేందర్ తల్లి స్వర్గీయ ఏలే అంతమ్మ దశదిన కార్యక్రమం హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## శాస్త్రిపురం సెక్షన్‌లో ఎస్.ఈ. రామ్ మోహన్ తనిఖీ

**వినియోగదారుల ఫిర్యాదులపై స్పందన-సిబ్బందికి మార్గదర్శకాలు**

**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ విద్యుత్ సరఫరాపై ఎస్.ఈ (ఓపీ) తనిఖీ రాజేంద్రనగర్ రామ్ మోహన్ శాస్త్రిపురం సెక్షన్ పరిధిలోని కింగ్స్ కాలనీ మరియు శాస్త్రిపురం ప్రాంతాలను గురువారం మధ్యాహ్నం ఎస్.ఈ (ఓపీ) పరిశీలించారు. ఈ తనిఖీలో భాగంగా ఆయన స్థానిక విద్యుత్ సిబ్బంది మరియు వినియోగదారులతో నేరుగా మాట్లాడారు. వినియోగదారుల నుండి వస్తున్న ఫిర్యాదులు, విద్యుత్ సరఫరా స్థితి, లోడ్ సమస్యలు వంటి అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, స్థానిక అధికారులకు తగిన సూచనలు చేస్తూ, వినియోగదారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని, సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతర సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డీఈ (ఓపీ) పి. రత్నాకర్ రావు, గగన్ పహాడ్ ఏడీఈ ఈశ్వర్ ప్రసాద్, శాస్త్రిపురం ఏఈ సుధాకర్ రాజు, మరియు ఇతర ఏఈలు, శాస్త్ర పురం సబ్ స్టేషన్ లైన్ ఇన్స్పెక్టర్ బుచ్చయ్య, లైన్మెన్ మణిరం నాయక్, మొయ్యినుది,అసిస్టెంట్ లైన్మెన్, శ్రీకాంత్ ఆయజ్, రహమతుళ్ళ,యామిన్,జూనియర్ అసిస్టెంట్ లైన్మెన్, వినోద్ , పాల్గొన్నారు. శాస్త్రిపురం సబ్ స్టేషన్ ప్రాంత ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు విద్యుత్ శాఖ కృషి చేస్తుందని అధికారులు హామీ ఇచ్చారు.



## లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాలలోని విద్యార్థులు తమ గురువులను పూజించి, సత్కరించి వారి నుండి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహాభారతం రచనతో ప్రపంచానికి గురువైన వేద వ్యాసుని పుట్టిన రోజును గురు పౌర్ణమిగా జరుపకుంటామని, గురువులను పూజించే సంస్కారం కేవలం భారతదేశంలోనే ఉందని, అలాంటి గురువులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీలో చేరడానికి అన్ని పార్టీలు, ఎస్సీ సామాజిక వర్గాల మద్దతు కూడగట్టిన గోపి రజక

- పెండింగ్ విద్యుత్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి ? కోలిపాక లక్ష్మణ్
- మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గా మైలారం జనార్దన ,కాప్ర మండల అధ్యక్షులుగా పొలాస కిరణ్ కుమార్

**మేడ్చల్, జూలై 10(క్రైమ్ మిర్రర్):** దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేస్తున్న దోభీలను భిన్న రిజర్వేషన్ల వల్ల ఓబీసీలుగా ఉన్న 11 రాష్ట్రాలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనక్కు నెట్టివేయబడ్డారని రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు ఆవేదన వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ అంబెద్కర్ నగర్ లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, జిల్లా యూత్ అధ్యక్షులు పోలాస సాయికుమార్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు హాజరై మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ, టీఆర్ఎస్, బీఎస్పీ పార్టీలతో పాటు మాల మాదిగ సామాజిక వర్గాల జాతీయ, రాష్ట్ర నాయకులు మద్దతు తెలిపారు కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చడానికి కృషి చేయాలని కోరారు. రజక కులవృత్తిదారులు ఉపయోగిస్తున్న 250 యూనిట్ల ఉచిత విద్యుత్ బిల్లులు తడిచి మోపెడవుతున్నాయని రాష్ట్ర వ్యాప్తంగా అయోమయానికి గురవుతున్నారు .కావున పెండింగ్ విద్యుత్ బకాయిలు తక్షణమే విడుదల చేసి రజక వృత్తి దారులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్ అన్నారు. మేడ్చల్ జిల్లా కమిటీ విస్తరణలో భాగంగా తెలంగాణ రజక



రిజర్వేషన్ సమితి మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షుడుగా మైలారం జనార్ధన్, మేడ్చల్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా పోలాస అశోక్ కుమార్, కాప్ర మండల అధ్యక్షులుగా పొలాస కిరణ్ కుమార్, కాప్రా మండల కార్యదర్శిగా ఓరుగంటి చంద్రమౌళి లను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, జిల్లా యూత్ అధ్యక్షులు పోలాస సాయికుమార్ వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామన్నారు.నూతన సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ మీడియా సెక్రెటరీ రాయపర్తి అజయ్, దసారం సతీష్ ,ఇటికాల సిద్దయ్య, సిహెచ్ సత్తయ్య,ఈ రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతు " కరపత్రము " ఆవిష్కరణ



■ కొండమడుగు నర్సింహ్మా

**బీబీనగర్, జూలై 10(క్రైమ్ మిర్రర్):** ఈనెల 23, 24 తేదీలలో బీబీనగర్ మండల కేంద్రంలోని పి.ఆర్.జి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తాలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతు " కరపత్రము " ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ అట్టడు వర్గాల హక్కుల కోసం కూలి పెంచాలని, భూమి పంచాలని, జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పరిరక్షించాలని నిరంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తూ వ్యవసాయ కార్మికులకు, పేదలకు అండగా నిలుస్తుంది వ్యవసాయ కార్మిక సంఘమని అన్నారు. 1936 లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం గ్రామీణ స్థాయిలో పెత్తందార్లు కొనసాగిస్తున్న ఆర్థిక దోపిడీకి, శ్రమ దోపిడీకి, సామాజిక అణిచివేతకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా మిగులు భూములను పేదలకు పంచాలని పోరాడి భూమిలేని పేదలకు లక్షలాది ఎకరాల భూమిని పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉందని అన్నారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఇంకా అనేక మందికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, దున్నుకొని జీవించడానికి సెంట్ భూమి కూడా లేని వారు లక్షలాదిగా ఉన్నారని ఆవేదన వెలుగుచ్చారు. కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ నిరుద్యోగాన్ని పెంచుతుందని తెలిపారు. ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలనే కుట్రలో భాగంగా ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధికి ఉరి పెడుతుందని విమర్శించారు. మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి, ప్రజా పంపిణీ వ్యవస్థనే లేకుండా చేయాలని చూస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలం ఎల్లదీస్తుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపైన, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూ సమస్యలపైన పోరాటాలను రూపొందించడానికి బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర కమిటీ సమావేశాల్లో చర్చించి ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిధులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు తోపాటు రాష్ట్రీయ వ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులకు కూడా పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ కందాడి దేవేందర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజాసంఘాల నాయకులు చింతల సుబ్బారెడ్డి, ఓవల్దాస్ సతీష్ , నోముల బస్వా రెడ్డి, నోముల ఎల్లారెడ్డి, బానోతు శంకర్, మంచాల స్వరూప, రుక్మిణి, బి. కుమార్, డి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటకు కొత్త ఎస్సైగా నాగరాజు



**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా:** రామన్నపేట పోలీస్ స్టేషన్‌కు కొత్త ఎస్సైగా నాగరాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో స్థానిక పెద్దలు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది ఎస్సై నాగరాజును సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ రామన్నపేట ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడటమే లక్ష్యంగా కృషి చేస్తాను. నేరాల నివారణకు ప్రత్యేక దృష్టి సారిస్తాను. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాను. అలాగే ప్రజల సహకారంతో రామన్నపేటను నేర రహిత మండలంగా తీర్చిదిద్దడానికి పని చేస్తాను అని తెలిపారు.

# పాత్రికేయ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం

- సమ్మక్క సారలమ్మ జాతరలో పాత్రికేయ మిత్రులు
- ఆనందం..ఆహ్లాదం..



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** పాత్రికేయ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం అంటే జర్నలిస్ట్ మిత్రులందరూ కలిసి ఒక చోట కలుసుకొని ఆనందంగా గడిపే ఒక కార్యక్రమం..ఇటువంటి సమ్మేళనాలు జర్నలిస్టులకు ఒక గొప్ప అవకాశం, ఎందుకంటే వారు తమ వృత్తిపరమైన జీవితంలో ఎదుర్కొనే ఒత్తిడి నుండి కాస్త ఉపశమనం పొంది, స్నేహితులతో కలిసి ఆనందంగా గడపడానికి ఇది ఒక మంచి అవకాశం. అంతాఇంతా కాదు.. మరచిపోలేని జ్ఞాపకాలను.. చిలిపి అల్లరిని గుర్తు చేసుకుంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్సాహంగా.. ఉల్లాసంగా గడిపారు. అరేయ్ నన్ను గుర్తు పట్టావా.? ఏంటి నువ్వేనా.. ఇంతలా మారిపోయావేంటి అంటూ పలకరింపులు.. నవ్వులు.. చిలిపి చేష్టల జ్ఞాపకాలతో బాల్యమిత్రుల సంతోషాలకు అవధులేకుండా పోయింది. ఈ అంతులేని ఆనందానికి.. పట్టరాని సంతోషానికి వేదికగా నిలిచింది..

# ఇందిరమ్మ ఇండ్ల పైలట్ ప్రాజెక్టు పంకెన అవస్థలు

- ఇసుక లేక ఇల్లు కట్టలేని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులు
- కేసులు పెడతామని అంటున్న క్వారీ సిబ్బంది.



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** పలిమెల మండలం పంకెన గ్రామంలో ఇదిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ముందుకు పోవాలి అంటే ఇల్లు నిర్మాణానికి అవసరమైన ఇసుక లేక అవస్థలు పడుతున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వాపోతున్నారు.పంకెన గ్రామం పైలట్ ప్రాజెక్టుగా ప్రకటించి గ్రామం లో 154 ఇల్లు మంజూరు అయ్యాయి. ఇల్లు కట్టడానికి ఇసుకే కరువు అయ్యింది. పంకెన లో ఇసుక క్వారీ ఉండి కూడా పంకేన ప్రజలు ఆ ఇసుకకు నోచుకోలేక పోతున్నరు ఇళ్ల లబ్ధి దారులు. ఇసుకకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు క్వారీ లోకి వెళితే కేసులు పెడతామని లబ్ధి దరులని బెదిరిస్తున్నారు ఇసుక క్వారీ యాజమాన్యం దీనిపై ఏ ఒక్క అధికారి కూడా దీనిపై చర్య తీసుకోవడం లేదు. ఇక నైనా అధికారులు వెంటనే స్పందించి దీనిపై చర్య తీసుకోవాలని పాగే జితేందర్ అన్నారు.



## తొగర్రాయి వేణుగోపాలస్వామి దేవాలయ భూములు కౌలు వేలంపాట

**కోదాడ జులై 10 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామ శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానానికి చెందిన 20 ఎకరాల కౌలుకు గురువారం వేలం పాటలు దేవాలయ సహాయక కమిషనర్ కోదాటి భాస్కరు దేవాలయ కమిటీ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ భూమి 20 ఎకరాలను నాలుగు రకాలుగా విభజించి వేలం నిర్వహించారు 3.30 ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన జడ వెంకటేష్ 80,000 రూపాయలకు పాలు దక్కించుకున్నారు 5 ఎకరాల భూమిని పులి సులోచన రావు, 1 లక్ష 85 000 కు అలాగే 1,30 ఎకరాల భూమిని 13 వేలకు ,పది ఎకరాల 8కుంటల భూమిని 3.22 లక్షలకు చిల్లా లింగయ్య దక్కించుకున్నారు ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా దేవాదాయ సహాయ కమిషనర్ కోదాడ భాస్కరు దేవాలయ కమిటీ చైర్మన్ అమర నాయిని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేవాలయ భూములు కౌలుకు వేలం పాడిన వారు గడవ లోపు నగదు చెల్లించాలని తెలిపారు లేనియెడల వేలం రద్దుచేసి తిరిగి వేలంపాటల నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో తుమ్మల వెంకట చలపతి ఆలయ పూజారి నందుల లక్ష్మి నరసింహ శాస్త్రి గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నార.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని రామ చంద్రునిపేట పంచాయతీ పరిధిలోని సంగంపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పిల్లలమర్రి సత్యం (52) ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.స్థానికులు శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ వారికి బాధిత కుటుంబం గురించి తెలియజేయగా ట్రస్ట్ చైర్మెన్ బాడిశ నాగరమేష్ వెంటనే స్పందించి గురువారం ట్రస్ట్ సభ్యుల ద్వారా మృతుని కుటుంబానికి దశ దినకర్మలకు ఖర్చుల నిమిత్తం రూ, 3000 ఆర్థిక సాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఇంధారపు రమేష్,కనుకుంట్ల నాగరాజు,కూ నారపు జగదీష్,బట్టా వీరాస్వామి ,కూనారపు సాయి,మంచర్ల సందీప్,కూనారపు కీర్తి వరుణ్,ఇందారపు గణేష్,అవిటికాల రామకృష్ణ,మంచార్ల మనోజ్,పిట్ట సిద్ధు,బట్ట రాకేష్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# కల్లూరు రామచంద్రారెడ్డి పైన కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు
- సట్టు తిరుమలేష్


**రాజపేట, జూలై 10(క్రైమ్ మిర్రర్):** ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గెలిచిన వెంటనే తన జీతాన్ని ప్రజాసేవకు వినియోగిస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి మీ 18 నెలల జీతాన్ని ఎవరికోసం ఖర్చు పెట్టారు శ్వేత పత్రం విడుదల చేయాలని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించడం జరిగింది. దానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చిపోయి రామచంద్ర రెడ్డి మీద తీవ్ర ఆరోపణలను చేయడం జరిగింది. కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలను ఖండిస్తూ రాజాపేట బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుందని మీరు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ శ్వేత పత్రం విడుదల చేయాలని అడిగిన బిఆర్ఎస్ నాయకులు కల్లూరు రామచందర్ రెడ్డి పైన కాంగ్రెస్ పార్టీ నాయకులను బిర్ల ఐలయ్య ఉసిగొలిపి ఇష్టానుసారంగా మాట్లాడడాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆలేరు నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా వారు స్వచ్ఛందంగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారని ఇటీవల ఎమ్మెల్యే ఇంట్లో ఆత్మహత్య చేసుకున్న గంధమల్ల రవి కుటుంబాన్ని పరామర్శించి 50 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించడం కూడా జరిగిందని అలాంటి వ్యక్తి పైన ఆరోపణలు చేయడాన్ని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించడం జరిగింది. గతంలో మీ



పార్టీలో ఉన్నప్పుడు మీ కార్యకర్తల చేత వారిని అవమానించి పార్టీలో నుండి బయటికి వెళ్లే విధంగా చేసిన ఘనత మీది కదా. వారు మీలాగా ఎక్కడ అక్రమాలు కబ్జాలు చేసిన దాఖలాలు లేవు అలాంటి వారిపైన ఆరోపణలు చేస్తే ఆకాశం మీద ఉమ్మ వేసినట్టే మీరు విమర్శకు ప్రతి విమర్శలు మానేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మరొకసారి టిఆర్ఎస్ నాయకుల పైన ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, జల సాధన సమితి అధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్,పారుపల్లి మాజీ సర్పంచ్ బొంగోని ఉప్పలయ్య గౌడ్, ఎడ్ల రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు అంకతి సుదర్శన్, సోషల్ మీడియా అధ్యక్షుడు గంధమల్ల సురేష్, నర్సాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎమ్మా భాస్కర్ రెడ్డి, రామిడి అశోక్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ మోత్కుపల్లి, బాలకృష్ణ,గొల్లన రవి తదితరులు పాల్గొన్నారు.

## నల్లబండగూడెం శ్రీ సాయి మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు..

**కోదాడ జులై 10 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: మండల పరిధిలోని నల్లబండగూడెం శ్రీ సాయి మందిరంలో దేవాలయ ట్రస్ట్ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, , గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు ,మాజీ తాజా ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు గురు పౌర్ణమి సందర్భంగా స్వామివారికి దేవాలయంలో తెల్లవారుజాము నుండే స్వామివారికి పంచామృత అభిషేకాలు,అర్చనలు, హారతి నివేదన, తీరొక్క పూలతో అలంకరణ, హారతి నివేదన, పల్లకి సేవ, వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కనుల పండువగ నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు సుమారు పదివేల మంది భక్తులకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు గ్రామ పెద్దలు అలసకాని శరభయ్య, ముంద్రా రంగారావు, ఏ శ్రీనివాసరావు, ముంద్రా శివరామకృష్ణ ,ఎం రామకృష్ణ



,ఆదినారాయణ ,ఎన్ వెంకటేశ్వర్లు ఎం నర్సింగరావు, బొల్లు రాంబాబు ,ముంద్రా రమేష్ పూర్ణయ్య ,సుందర్రావు ,భాస్కర్ రావు , విశ్వేశ్వరరావు, సుధాకర్ రామారావు, వేలాదిమంది మహిళా భక్తులు వివిధ గ్రామాల నుండి వచ్చిన సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు

## తమ్మర సాయి మందిరములో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**కోదాడ జులై 10 ( క్రైమ్ మిర్రర్ ) :** కోదాడ: పట్టణంలోని స్థానిక తమ్మర బండ పాలెం 3 వ వార్డు నందు గల సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు భక్తుల సహకారంతో దేవాలయ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామివారికి పంచామృత అభిషేకాలు,అర్చనలు, హారతి నివేదన, తీరొక్క పూలతో అలంకరణ, హారతి నివేదన, పల్లకి సేవ, వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కనుల పండువగ నిర్వహించారు. తమ్మర గ్రామంలో పెద్ద ఎత్తున స్వామి వారిని కోలాటాలు వృత్యాల మధ్య ఊరేగించారుభ క్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ



కమిటీ వారు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సాయి భక్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చొప్పదండి, జూలై 10(క్రైమ్ మిర్రర్):** చొప్పదండి మండలంలో శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా చొప్పదండి మున్సిపాలిటీ ద్వారా కొనుగోలు చేసిన ఇంటింటి నుండి తడి చెత్త పొడిచెత్త సేకరించే 40 లక్షల రూపాయల విలువ గల ఐదు నూతన వాహనాలను ప్రారంభించడంతో పాటు, జవహర్ నవోదయ విద్యాలయంలో 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అనంతరం విద్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్నకొండ గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో మడేలయ్య స్వామి గుడి వద్ద నూతనగా ఏర్పాటు చేసిన బోర్ మోటార్, రాజన్నల కులస్తుల గౌరె మేకల సహకార మార్కెట్టులో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైటును ప్రారంభించి బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. గురుపౌర్ణమి పురస్కరించుకుని మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్, పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు లో బిఎల్ఓ పాత్ర కీలకం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** జాతీయ స్థాయి బూత్ లెవల్ ఆఫీసర్ల శిక్షణా కార్యక్రమం గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ పి.రాంబాబు పాల్గొని మాట్లాడుతూ, " ఓటర్ల నమోదులో బిఎల్ఓల పాత్ర అత్యంత కీలకం. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును ప్రతిఒక్కరికి వినియోగించుకునేలా చేయడంలో బూత్ స్థాయి అధికారుల కృషి అభినందనీయం. సమర్థవంతమైన ఓటర్ల జాబితా నిర్వహణకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పరిధిలోని 35 పోలింగ్ స్టేషన్ లకు సంబంధించిన బిఎల్ఓలు పాల్గొన్నారు. ఎన్నికల నియమాలు, ఓటర్ల నమోదు ప్రక్రియ, పంపిణీ విధానం,బిఎల్ఓ అప్లికేషన్ల వినియోగం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి, తహశీల్దార్ శ్రీనివాసరావు ,డీటి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# వికలాంగ, వృద్ధుల, వితంతుల, ఆసరా పెన్షన్ ల పెంపు పోరాటాన్ని ఉధృతం చేస్తాం

ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి-బోయ లింగస్వామి మాదిగ



**చౌటుప్పల్, జూలై 10(క్రైమ్ మిర్రర్):** ఈనెల 17 న వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి ఎచ్ పి యస్), ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి,చౌటుప్పల్ మండల స్థాయి సదస్సు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహించనున్నము అని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్మార్పీస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ,వీ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ధరణికోట నరసింహ, ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, ఎం ఎస్ పి, జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,లు హాజరవుతున్నారు కావున చౌటుప్పల్ మండల పరిధి గ్రామాల్లో ఉన్న వృద్ధులు వితంతువులు వికలాంగులు అధిక సంఖ్యలు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాం . కాంగ్రెస్ ప్రభుత్వం ఎఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలి.ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/-, ఇతర ఆసరా పెన్షన్లు 4000/-, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/-లు వెంటనే ఇవ్వాలి. హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా చెల్లించాలి. లేదా వీ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్రంలో వికలాంగులందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం

# విశ్వ గురు వ్యాసమహర్షి వచనాలు సదా ఆచరణీయం



**చౌటుప్పల్, జూలై 10(క్రైమ్ మిర్రర్):** అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ చౌటుప్పల ఆధ్వర్యంలో వేద వ్యాసుని జయంతోత్సవాలు చౌటుప్పల పురపాలిక కేంద్రంలో గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమము నకు సంస్థ ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య అధ్యక్షత వహించారు. ఈ ఉత్సవంలో ప్రముఖ సాహితీవేత్త ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు మాట్లాడుతూ వేద వ్యాసుని సందేశాలు వచనాలు సదా ఆచరణీయమని, వాటిని త్రికరణ శుద్ధిగా పాటిస్తే సమాజం శాంతి ధామం అవుతుందని అన్నారు. ఈ గురు పూర్ణిమ నీ పురస్కరించుకొని ప్రముఖ పంచాంగ గణిత సిద్ధాంతి బ్రహ్మశ్రీ రాచకొండ వేణు కుమార్ ఆచార్య , ఆరోగ్య సమాజ స్థాపన కై కృషి చేస్తున్న డాక్టర్ అవ్వారు శ్రీనివాస్ ప్రసాద్, సమాజ హితైసులు అయ్యాడపు ప్రతాపరెడ్డి, జిల్లా చంద్రం, ఎదునోజు విశ్వనాథ ఆచార్య బ్రహ్మశ్రీ రాచకొండ భాస్కరాచార్య లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బడుగు జయప్రకాష్, కాసోజు విద్యారాణి , బాలగోని వెంకటేశం, పోలోజు రాజు, పోలోజు వెంకటాచారి, దేశగోని శ్రీశైలం గౌడ్, సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ అడిషనల్ డీజీపీ ప్రవీణ్ కుమార్ కలిసిన బంగారు దీపక్....!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** సుప్రీమ్ స్వేరో రిటైర్డ్ ఐపిఎస్ ఆఫీసర్ , గురుకుల విద్యాసంస్థలలో సరికొత్త విధానం తీసుకొచ్చి పేదరికం అనేది చదువుతూనే మారుతుంది అని ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా చేసిన డా" ఆర్ ఎస్ , ప్రవీణ్ కుమార్ గురువారం జగిత్యాల జిల్లా కు వచ్చిన సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బంగారు దీపక్. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్తూ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.వీరితోపాటు అంబేద్కర్ సంఘం రాష్ట్ర లీగల్ అడ్వైజర్ ఎర్ర రమేష్. నవకాంత్. అంజయ్య తదితరులు ఉన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి





**నారాయణపురం, జూలై 10(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కిష్టం పార్వతమ్మ బుధవారం మధ్యాహ్నం అనారోగ్యంతో మరణించారు. వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించివారి కుటుంబ సభ్యులకు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, భూపని బలరాం, మాజీ వార్డ్ సభ్యులు ఉప్పరగొని యాదయ్య, బోయ నరసింహ, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, ఎర్రోళ్ల ముత్త య్య, బోయ శంకరయ్య, యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, బంగారు సత్తయ్య, దుర్గా%శీ% లింగస్వామి,సింగం కృష్ణ,ఏనుగు శివ, చెదురువెల్లి అబ్బాయ్య తదితరులు పాల్గొన్నారు

# పదివేల రూపాయలు పెట్టి కొంటే పది రోజులు పని చేయవా..?

- భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో నాసిరకపు సైకిలను అమ్ముతున్న రమాదేవి సైకిల్ షాప్
- ప్రింటింగ్ పేపర్ బిల్లులపై వస్తువులు విక్రయిస్తున్న రమాదేవి సైకిల్ షాప్
- జిల్లా సేల్స్ టాక్స్ అధికారులు ఉన్నారా లేరా ?
- జిఎస్టి బిల్లు లేకుండా వస్తువులు విక్రయం

**భద్రాచలం జులై 10:** భద్రాచల పట్టణంలో బస్టాండ్ కాంప్లెక్స్ లో ఎన్నో సంవత్సరాల నుంచి సైకిల్ వ్యాపారం చేస్తూ గిరిజన ప్రజలను మోసం చేస్తు గిరిజన ప్రజల రక్తాన్ని పీల్చుకుంటూ కోట్లకు పడగెత్తిన రమాదేవి సైకిల్ షాప్ యాజమాన్యం. గత నెల 26 తేదీన భద్రాచలం పట్టణానికి చెందినటువంటి . పాయం కృష్ణకుమారి అను మహిళ తిని తినక తండ్రి లేని తన మనవడినీ సంతోషపరచడానికి సైకిల్ కొనడానికి డబ్బులు దాచిపెట్టుకొని, పుట్టినరోజు సందర్భంగా తన మనవడికి సైకిల్ కొనడానికి తాను తన కూతురు మనవడు వెళ్లడం జరిగింది. రమాదేవి సైకిల్ షాప్ నందు ఉన్నటువంటి యజమానిరాలు అభం శుభం తెలియని చిన్న పిల్లవాడికి తన దగ్గర ఉన్నటువంటి నాసిరకపు సైకిలను ఇదే కంపెనీ సైకిల్ పిల్లలంతా ఇదే సైకిల్ కొంటున్నారు నువ్వు కూడా కొనుక్కో అంటూ పిల్లగాడని మోసపూరితమైన మాటలు చెప్పి తాను తను దగ్గర ఉన్నటువంటి నాసిరకకు సైకిలను అక్షరాల 10000 రూపాయలు కి సైకిల్ అమ్మడం జరిగినది. సైకిల్ కొనుక్కుని సంతోషంగా ఇంటికి తిరిగి వచ్చిన పిల్లాడికి ఆ సంతోషం ఎన్నో గంటలు మిగల్లేదు తెచ్చిన మూడు రోజులకే సైకిలు పాడైపోవడం జరిగినది, దానిని రమాదేవి సైకిల్ షాప్ యాజమాన్యానికి ఫోన్ చేసి అడగగా ఆ సైకిల్ రిపేర్ చేసే టెక్నీషియన్ లేడు వారం రోజుల తర్వాత తీసుకురండి చేసి పెట్టే బాధ్యత నాది అని హామీ ఇవ్వడం జరిగినది. వారం రోజుల తర్వాత తీసుకెళ్తే ఈ వస్తువు పనిచేయదు పాడైపోయింది కొత్త వస్తు వేయాలంటే 2500 రూపాయలు అవుతది. సైకిళ్ళకి ఎటువంటి వారంటీలు ఉండవు అని డబ్బులు ఇస్తేనే సైకిల్ బాగు చేస్తానని పిల్లవాడి మామయ్యతో రమాదేవి సైకిల్ షాప్ యజమాని దురుసుగా చిరాగ్గా సమాధానం చెప్పడం జరిగింది.. తన మామయ్య సైకిల్ షాప్ యజమానిని పాడైపోయిన వస్తువు తీసేసి మామూలు సైకిల్ లాగా చేయండి అని బతిమిలాడాడు. యజమాని డబ్బులకి కక్కుర్తి పడి సరే దీనిని 500 రూపాయలు ఇవ్వు మాములు సైకిల్ లాగా చేసి ఇస్తాను అని మరలా హామీ ఇచ్చాడు. ఇచ్చి రెండు రోజుల తర్వాత ఫోన్ చేసి సైకిలు బాగు చేయడం జరిగినది వచ్చి తీసుకెళ్ళు అని పిల్లవాడి




మామయ్యకి ఫోన్ చేసి రమాదేవి సైకిల్ షాప్ యజమాని తెలపడం జరిగినది. తన మామయ్య సైకిల్ షాప్ వద్దకు వెళ్లి తను ఒప్పుకున్నటువంటి 500 రూపాయలు యజమానికి ఫోన్ పే ద్వారా చెల్లించడం జరిగినది. డబ్బులు కట్టి సైకిల్ తీసుకెళ్లిన పది నిమిషాలకే మరల ఇంకొక వస్తువు పాడైపోవడం జరిగినది. వెంటనే సైకిల్ షాప్ వద్దకు సైకిల్ తీసుకొని పాడైపోయిన వస్తువుని యజమానికి చూపెట్ట గా ఈ వస్తువు పాలైపోయింది మరల 15 వందల రూపాయలు ఇవ్వు బాగు చేసి పెడతాను అని యజమాని వాళ్ళ మామయ్యతో అన్నారు ఇదేంటి ఇప్పుడే బాగు చేసావు 500 రూపాయలు తీసుకున్నావు మళ్ళీ ఇంకొక వస్తువు పాడైపోయింది ఇట్లాంటి నాసిరక్క వస్తువులు ఎందుకు అమ్ముతున్నావు అని ప్రశ్నించగా నేను అమ్మే వస్తువుకి ఎటువంటి వారంటీలు గ్యారెంటీలు ఉండవు, నన్ను ఏ అధికారి అయినా ఏమి చేయలేడు. మాకు సంబంధించిన అధికారులకు మేము భారీగా ముడుపులు చెల్లిస్తున్నాము మీ దిక్కున చోట చెప్పుకో అంటూ పిల్లవాడిని, వాళ్ల మావయ్యకి సమాధానం చెప్పడం జరిగినది. గిరిజన ఏజెన్సీ లాంటి. ప్రాంతంలో నాసిరకపు సైకిల్ తయారీ రమాదేవి సైకిల్ షాపు పై స్టేట్ అండ్ డిస్టిక్ క్వాలిటీ చెకప్ అధికారులు. ఏజెన్సీ అధికారి అయినటువంటి ఐ టి డి పి ఓ, జిల్లా ఎస్పీ , జిల్లా కలెక్టర్ తక్షణమే రమాదేవి సైకిల్ షాప్ ను సీజ్ చేసి యజమానిపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుని న్యాయం జరిగేలా చూడగలరని కోరుతున్నారు.

## మంత్రుల పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

- సభాస్థలిని పరిశీలించిన అదనపు కలెక్టర్ ఆర్డిఓ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి దామోదర రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు పర్యటించనున్నారు కల్వకుర్తి పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఏర్పాటు చేసిన సభాస్థలిని గురువారం స్థానిక నాయకులతో కలిసి అదనపు కలెక్టర్ దైవ సహాయం, ఆర్డిఓ శ్రీను, తాసిల్దార్ ఇబ్రహీం పరిశీలించారు. నియోజకవర్గంలోని పలు ప్రధాన రహదారుల విస్తరణ అదే విధంగా కల్వకుర్తి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంత్రులు భూమి పూజ చేయనున్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో నియోజకవర్గ ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు నాయకులు ఆనంద్ కుమార్, సురేందర్ రెడ్డి, షానవాజ్ ఖాన్, రమాకాంత్ రెడ్డి, డాక్టర్ శివరాం తదితరులు ఉన్నారు



## గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగ స్వామి

**సంస్థాన్ నారాయణపురం,జూలై 10(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గుడి గుట్ట సాయిబాబా దేవాలయం లో శ్రీశ్రీశ్రీ శంకర నంద స్వామి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి హాజరై సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం దేవాలయ నిర్మాణ దాతలు భాగ్యం రమాదేవి-జంగయ్య దంపతులు ఉప్పల లింగస్వామిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల ఓంకార్, సూర రాజయ్య, వందనపు రమేష్, దాచేపల్లి ఉమాశంకర్, ఇరుకుల్లా సురక్షితం, దూసరి వెంకటేష్ గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు, ఉప్పల నాగరాజు, విడం సాయి కిషోర్ నేత దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## సీఎం సభను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే మందుల సామేల్

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ఈనెల 14న జరగనున్న సీఎం సభకు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఉమాదేవి ఫంక్షన్ హాల్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమనికి తుంగతుర్తి నియోజకవర్గానికి రానున్నారని తెలిపారు. సీఎం మొదటిసారి నియోజకవర్గానికి వస్తున్నందున నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరై సీఎం సభను విజయవంతం చేయాలని కోరారు. ఈనాటి కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,పిఏసీఎస్ చైర్మన్ నాగం జయసుద సుదాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి, పాల్వాయి నాగరాజు,కట్ట మల్లారెడ్డి, బత్తుల నాగమల్లు,పసుల అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

## బిజెపి పార్టీ సీనియర్ నాయకుని కుటుంబానికి ఆర్థిక సంఘం

- బిజెపి పార్టీ మండల శాఖ

**సంస్థాన్ నారాయణపురం, జూలై 10(క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని మర్రిబావి తండా గ్రామపంచాయతీకి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు సభావత్ కిషన్ నాయక్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబానికి భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున ?10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,జిల్లా నాయకులు జక్కర్తి బిక్షం,మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,మండల కార్యదర్శి జర్పుల వినోద్ కుమార్, మర్రిబావితండ గ్రామ నాయకులు మెగావత్ రత్తు నాయక్,మెగావత్ వినోద్ నాయక్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## విజేత సూపర్ మార్కెట్" ను ప్రారంభించిన చేవెళ్ళ ఎమ్మెల్యే "కాలే యాదయ్య

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్ పల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన "విజేత సూపర్ మార్కెట్" ను చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి మాతృదేవోభవ ఆశ్రమం హార్ధిక సహాయం



**సంస్థాన్ నారాయణపురం, జూలై 10(క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన నీరు పేద కుటుంబం బోధకాలతో బాధపడుతున్న వికలాంగురాలు కిష్టం పార్వతమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి మాతృదేవోభవ అనాధాశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పారమోని యాదయ్య,చింతల సత్యనారాయణ, గుజ్జుల మునయ్య,కిష్టం శ్రీరాములు,భూపని బలరాం తదితరులు పాల్గొన్నారు.

## పాతాళ త్రికోణ మహాకాళి ఆలయాన్ని దర్శించుకున్న శంకర్పల్లి కాంగ్రెస్ నాయకులు పాపి రెడ్డి గారి రఘునందన్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** గురు పౌర్ణమి సందర్భంగా శంకర్పల్లి మండలంలోని పర్వేద అనుబంధ గ్రామము కొత్తగూడెంలో ఉన్న పాతాళ త్రికోణ మహాకాళి ఆలయాన్ని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు పాపిరెడ్డి గారి రఘునందన్ రెడ్డి , రఘురాం రెడ్డి, వారి ఫ్యామిలీ,



# ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి -సైదులు
- ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి -నేషనల్ కమిటీ మెంబర్ బి. దేవేందర్

**క్రైమ్ మిర్రర్ శంషాబాద్:** జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టి డబ్ల్యూ జె ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం . సైదులు అన్నారు. గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టి డబ్ల్యు జే ఎఫ్ ) రాజేంద్రనగర్ నియోజకవర్గ స్థాయి సమావేశం గండిపేట మండల పరిధిలోని ఖానాపూర్ లో నియోజకవర్గ అధ్యక్షులు ఏ. గోపాల్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో నేషనల్ కమిటీ సభ్యులు బి. దేవేందర్ పాల్గొన్నారు. యూనియన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఇ.బుచ్చన్న కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని తెలిపారు. గత ఎన్నికల్లో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఆ పార్టీ ఇప్పటివరకు ఏ ఒక్క హామీ నెరవేరలేదన్నారు.. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడుతున్న మీడియా రంగాన్ని పట్టించుకోకపోవడం వల్ల అందులో పని చేస్తున్న జర్నలిస్టుల జీవితాలు ఆగమవుతున్నాయని తెలిపారు. వార్తలు రాసే క్రమంలో జర్నలిస్టులపై అనేకమైన దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఇండ్ల స్థలాలు, కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు.



ఉద్యోగ భద్రత, గౌరవ వేతనం, పెన్షన్ హెల్త్ కార్డులు, పిల్లలకు ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ ఇవ్వాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో యూనియన్లకతీతంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. నేషనల్ కమిటీ మెంబర్ దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు పెంచాలని సూచించారు. తమ హక్కుల సాధన కోసం ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యక్ష కార్యదర్శులు ఏ. గోపాల్ ఇ. బుచ్చన్న మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం జర్నలిస్టుల సమస్యల కోసం ప్రతిపాదించిన పలు తీర్మానాలను కచ్చితంగా అమలు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కే. సుదర్శన్ గౌడ్, ఎం. శ్రీనివాస్, సలహాదారు కే. యాదయ్య, ఉపాధ్యక్షులు ,ఇ. ప్రభాకర్ , పీ.మాధవాచారి, సహాయ కార్యదర్శులు పి. యాదగిరి, ఎం. శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి ఆర్. జ్ఞానేశ్వర్, ఎం . విజయ్, ఎం. కిట్టు ప్రసాద్, సుధీర్ కుమార్, అనిల్ కుమార్, జీ. శ్రీనివాస్ జీ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు సభ్యత్వం అందజేస్తున్న నాయకులు

# రోడ్డు డివైడర్ నిర్మించారు – వేగ నిరోధక సూచికలు మరిచారు

- నిత్యం రోడ్డు దాటి సమయాల్లో ప్రమాదాలు చవిచూస్తున్న కార్మికులు
- జీబ్రా క్రాసింగ్ లేవు... వేగనిరోధక సూచిక బోర్డులు లేవు.


**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్):** దుర్గా నగర్ నుంచి ఆరంఘర్ వరకు ఇన్నర్ రింగ్ రోడ్డులో గల సెంట్రల్ డివైడర్ అభివృద్ధి పనులు గత కొంతకాలంగా కొనసాగుతున్నాయి. దాదాపు ఈ పనులు పూర్తి అయ్యాయి. అక్కడ రోడ్డు దాటేందుకు మార్కండేయ నగర్ ఎల్లమ్మ దేవాలయం ఎదురుగా డివైడర్ మధ్యలో నడకదారి వదిలారు. ప్రతినిత్యం 5000 నుంచి 10000 మంది కార్మికులు, పాదచారులు రోడ్డు దాటి తమ తమ విధులకు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి చేరేందుకు ప్రయత్నిస్తారు. దుర్గా నగర్ నుంచి వేగంగా దూసుకొచ్చే వాహనాలు, ఆరంఘర్ వైపు నుంచి అంతే వేగంతో వచ్చే వాహనాలు పాదచారులను గ్రహించే వీలుగా కనీస సూచిక బోర్డులు, వేగనిరోధక సూచికలు, జీబ్రా క్రాసింగ్ లేకపోవడంతో ప్రతిరోజు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పలువురు మహిళా కార్మికులు వ్యక్తం చేశారు. ఇప్పటికే పదుల సంఖ్యలో ఇక్కడ రోడ్డు ప్రమాదాలకు గురై వికలాంగుల గా మారిన వారితోపాటు, ప్రాణాలు కోల్పోయిన కార్మికుల సంఖ్య కూడా అధికంగానే ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లమ్మ దేవాలయానికి వచ్చే భక్తుల వాహనాల ఫోటోలు తీసి చలానాలు వేసే ట్రాఫిక్ పోలీసులకు ఇక్కడ కనీసం జిబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన మాత్రం రాకపోవడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు నిర్మించే అవకాశం లేకపోతే కనీసం వాహన వేగాన్ని నిరోధించే వీలుగా స్పీడ్ లిమిట్ లైన్స్ వేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు ఇన్నర్ రింగ్ రోడ్డు లోని ఎల్లమ్మ దేవాలయం వద్ద ప్రమాదాలు ఎదురు కాకుండా పోలీస్ సిబ్బందిని నియమించాలని మార్కండేయ నగర్ ప్రజలు, కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆరాంఘర్ నుంచి దుర్గా నగర్ వైపు వెళ్లే ఇన్నర్ రింగ్ రోడ్డు లో గల మార్కండేయ నగర్ శ్రీ ఎల్లమ్మ దేవాలయం ఎదురుగా కాలినడకన రోడ్డు దాటుతున్న మహిళా కార్మికురాలని ఢీ కొట్టిన వాహనం. తీవ్ర గాయాలతో అక్కడే పడిపోయిన మహిళ. స్థానికులు స్పందించి వెంటనే 108 కి సమాచారం ఇచ్చారు. 108 వచ్చే వరకు అక్కడే వేచి ఉన్న స్థానికులు బాధితురాలని 108 సిబ్బంది సహాయంతో ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ పూనంగా స్థానికులు తెలిపారు. బాధితురాలి మోచేతి కింది భాగము, కాలి పి క్క భాగంలో సుమారు 2 ఇంచుల మేర చర్మం ఎగిరి పడి పోయింది. కాటేదాన్ పారిశ్రామిక వాడలోని ఓ కంపెనీలో పని ముగించుకొని ఇంటికి వెళుతుండగా ఘటన. బాధితురాలు బాబుల్ రెడ్డి నగర్ నివాసిగా తెలిసింది







## కొండోజు నవీన్ కుమారచార్యులకు సన్మానం



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** గురుపౌర్ణమి సందర్భంగా మునుగోడు ప్రాచీన శివరామ క్షేత్రాలయం ప్రధాన అర్చకులు మరియు శివశక్తి పీఠం వ్యవస్థాపకులు కొండోజు నవీన్ కుమారచార్యులను శిష్య బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా జ్ఞాపికను అందజేశారు..శ్రీరామోజు మహేష్, బొల్లోజు శ్రీకాంత్ చారి, కంచనపల్లి దామోదర్,తిరందాసు ప్రవీణ్ కుమార్,తిరందాసు శ్రవణ్ పాల్గొన్నారు..

## కల్తీ కల్లు సంఘటన పై చర్య తీసుకోవాలి

- మృతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలి.
- గీత పని వారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ డిమాండ్

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కూకట్ పల్లి లో హైదర్ గూడ, షంషీగూడ ఇందిరానగర్, కల్లు డిపోలో కల్తీ కల్లు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గీత పనివారాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నూతనకల్ మండల కేంద్రంలో గీత పని వారల సంఘం మండల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కల్తీకల్లు తాగి 6 గురు చనిపోయారని మరి కొంతమంది అస్వస్థకు గురయ్యారు. కల్లులో కల్తీ చేయడం వలన ఈ దుర్ఘటన జరిగిందని అన్నారు. కల్తీ కల్లు కి పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతంలోని గీత కార్మికులు స్వచ్ఛమైన ప్రకృతి పానీయాన్ని ప్రజలకు అందిస్తున్నారు. ఇది ఆరోగ్యానికి ఎంతో మంచిదని డాక్టర్లు, సైంటిస్టులు చెప్పుతున్నప్పటికీ ఇలాంటి తరుణంలో కొంతమంది వ్యాపారులు కల్తీ కల్లు కు పాల్పడడం వలన గీత కార్మికులకు నష్టం కలుగుతుందని అన్నారు. అందుకని సంబంధిత అధికారులు కల్తీ జరగకుండా చూడాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని, చనిపోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించాలని గీత పని వారాల జిల్లా కమిటీ తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతనకల్ సొసైటీ అధ్యక్షులు బూడిద సైదులు గౌడ్, ముగుళ్ళ వెంకన్న గౌడ్, బండపల్లి శీను గౌడ్, మారగోని వెంకన్న గౌడ్ మొగుల వెంకన్న గౌడ్ , బూడిద రవి, ముత్య%శీ% మల్లురు, మద్దెల సురేందర్, బండపల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.




# నల్లగొండను టీబి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

■ కలెక్టర్ ఇలా త్రిపాఠి




**మిర్యాలగూడ, జూలై 10 (క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లాను పూర్తిగా క్షయ వ్యాధి (టిబి) రహితంగా తీర్చిదిద్దే దిశగా అందరూ సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో గురువారం నిర్వహించిన "టిబి ముక్త్ భారత్ అభియాన్" పై సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఈ లక్ష్యాన్ని సవాలుగా తీసుకొని చర్యలు చేపట్టాలని సూచించారు.సాంకేతికత తక్కువగా ఉన్న కాలంలోనూ దేశంలో కమ్యూనిటీ సహకారంతో అంటువ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొన్న ఘనత వైద్య ఆరోగ్యశాఖకు ఉందని గుర్తుచేశారు. అదే విధంగా టిబి నిర్మూలనకూ ఈ శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖలు కూడా కృషి చేయాలని అన్నారు. వైద్యాధికారులు, డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తమ విధులను కేవలం రొటీన్ గా కాకుండా, ఫలితాల దృష్టితో నిర్వర్తించాలని సూచించారు.టిబి నిర్మూలనకు అక్టోబర్ 2 నాటికి నల్లగొండను టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ క్రమంలో ఆశా, ఏఎన్ఎంలు గ్రామాలకి వెళ్లి ప్రజలకు టిబిపై అవగాహన కల్పించాలని సూచించారు. రెండు వారాలకుపైగా దగ్గుతో బాధపడేవారిని గుర్తించి పరీక్షలు చేయించేందుకు చైతన్యం కల్పించాలని కోరారు.మిర్యాలగూడలో రైస్ మిల్లులు అధికంగా ఉండటం, ధూళి ఎక్కువగా ఉండటం వల్ల టిబి బారినపడే అవకాశం ఎక్కువగా ఉందని ఆమె చెప్పారు. అందువల్ల రైస్ మిల్లుల్లో పనిచేసే కార్మికులు, డ్రైవర్లు, హమాలీలు, ఇతర కార్మికులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించేందుకు షెడ్యూల్ రూపొందించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌కు ఆదేశాలు జారీచేశారు. ప్రతి వివరాన్ని సమయానుకూలంగా డేటా ఎంట్రీ చేయాలని ఆమె తెలిపారు. గ్రామ పంచాయతీల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టే ఆశ కార్యకర్తలను సన్మానిస్తామని వెల్లడించారు.రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున రూ. 20 లక్షల విలువ చేసే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్-రే మిషన్‌ను వైద్య ఆరోగ్యశాఖకు అందజేయడం పట్ల కలెక్టర్ సంఘ ప్రతినిధులను అభినందించారు.జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, 2024లో జిల్లాలో 2,426 టిబి కేసులు నమోదవగా, 66 మంది మృతి చెందారని, ఈ సంవత్సరం ఇప్పటివరకు 1,296 కేసులు గుర్తించగా 10 మంది మృతి చెందారని తెలిపారు. మిగిలిన వారికి క్రమం తప్పకుండా చికిత్స అందిస్తున్నట్లు వివరించారు.టిబి ముక్త్ గ్రామ పంచాయతీల కింద 2023లో 36, 2024లో 96 గ్రామ పంచాయతీల్లో ఒక్క టిబి కేసు కూడా నమోదు కాలేదని తెలిపారు. 2025 డిసెంబర్ నాటికి టిబిలేని జిల్లాగా నల్లగొండను తీర్చిదిద్దే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రుల కో ఆర్డినేటర్ డాక్టర్ మాతృనాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్, అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వోలు కేస్ రవి, వేణుగోపాల్ రెడ్డి, పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మేనేజర్ హరీష్, సంఘ ప్రతినిధులు గౌరు శ్రీనివాస్, భద్రం, బి. వెంకటరమణచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి తర్వాత అత్యంత గౌరవనీయ స్థానం గురువుకే దక్కుతుంది.

**గండిపేట : (క్రైమ్ మిర్రర్):** భారతీయ సనాతన ధర్మంలో తల్లి, తండ్రి తర్వాత అత్యంత గౌరవనీయ స్థానం గురువుకే దక్కుతుంది. తల్లిదండ్రుల వద్ద మనం కొన్ని విషయాలే నేర్చుకుంటాం.. కానీ, గురువుల వద్ద నుంచి అనేక విషయాలను నేర్చుకుంటాం. అందుకే గురువును.. 'గురు బ్రహ్మ.. గురు విష్ణు.. గురు దేవో మహేశ్వరః, గురు సాక్షాత్ పర బ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః' అని గణేష్ నగర్ స్థానిక నాయకులు కొనియాడుతారు. గురు పూర్ణిమ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో గణేష్ నగర్ స్థానిక నాయకులు పులిజాల వివేకానంద నేత, బాస శ్రీనివాస్ నేత, బొల్లి గట్టయ్య, గోవింద్ కలిసి ప్రధాన ఉపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు మాణిక్యం, వి.జె. లక్ష్మి బాయ్, టీ. మద్దిలేట్టే, ఎస్. విజయలక్ష్మి, డి. జ్యోష్న, బి. శిరీష లను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ... గురు పూర్ణిమ అనే పవిత్ర రోజున విద్యను పంచే ఉపాధ్యాయులను గుర్తించి ఇలా గౌరవించడం చాలా ఆనందంగా ఉంది. విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలకు ఇలాంటి గుర్తింపు మరింత ప్రోత్సాహాన్నిస్తుంది. ఈ సత్కారం పట్ల మా తరపున గణేష్ నగర్ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అదే విధంగా గణేష్ నగర్ మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుల బృందంకు సన్మానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ...ఇలాంటి గుర్తింపు మాకు ఎంతో ఉత్సాహాన్నిస్తుంది. గురుపూర్ణిమను పురస్కరించుకుని విద్యారంగంలో చేస్తున్న మా కృషికి గౌరవం లభించడం ఎంతో ఆనందంగా ఉంది. విద్యార్థులకు మంచి విలువలు, నైతికత, భవిష్యత్తు సిద్ధం చేయడంలో మా వంతు కృషిని కొనసాగిస్తాం. ఈ గౌరవం మరింత బాధ్యతగా భావిస్తున్నాం అని చెప్పారు.









# 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

- ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య,
- రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** బిసి లకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బిసిపిఎఫ్, బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా చేస్తామని చెప్పడం బీసీ లను మోసం చేయడమే అన్నారు. గురువారం హైదరాబాద్ లో జరిగే క్యాబినేట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించాలన్నారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట తప్పి.. ఎన్నికలను జీ.ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా 42శాతం బీసీలకు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీలకు అతీతంగా రాష్టంలోని బిసి సామాజిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈనెల 15 న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలతో బిసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహా ధర్నా కు బిసి ల నుండి అన్ని సంఘాలు, ప్రజలు, వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే, ఎంపీ ల వరకు రాజకయపార్టీల కతీతంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు, రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి పెద్దయెత్తున పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ లో ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్, ప్రణీల్ చందర్, సుర్వి యాదయ్య గౌడ్, దేవి రవీందర్, సుప్ప ప్రకాష్, వల్లూరి వీరేష్, నవీన్, సాగర్, రాజేష్, మేకల కనకయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం



అందుకు గాను 2025 సంవత్సరాన్ని సంస్థాగత సంవత్సరంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. దానిలో భాగంగా గుజరాత్ ను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోని పూర్తి చేయడం జరిగింది అని అన్నారు .ప్రతి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నియామకం కోసం స్వయంగా రాహుల్ గాంధీ గుజరాత్ వెళ్లి ప్రతి జిల్లాకు ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి స్థాయి వాళ్లను కూడా ప్రతి జిల్లాకి ఒకరని పంపించి అక్కడ ఉన్నటువంటి కార్యకర్తలతోటి నాయకులతోటి ప్రతి ఒక్కరితో మాట్లాడి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నియమించడం జరిగింది అని అన్నారు. నాతోపాటు ఇంకా 9 మందిని ప్రతి ఒక్కరిని ఒక్కొక్క ఉమ్మడి జిల్లాకు వ్యవహారాలను చూడడానికి మండల కమిటీలు మండల అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కమిటీలను ఆ నియామకాలని పర్యవేక్షించడానికి తనను కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాకి ఇన్చార్జిగా నన్ను పంపించడం జరిగిందని అన్నారు. వివిధ కార్పోరేషన్ల వివిధ గవర్నమెంట్ డైరెక్టర్లు మెంబర్లకు సంబంధించినటువంటి నియామకాలు రాష్ట్ర స్థాయిలో పూర్తి చేయడానికి ఈ జిల్లా నుంచి ప్రతిపాదనలు 12వ తారీకు వరకు పిసిసి అధ్యక్షులకు పంపించాలని తెలిపారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముఖ్యమైన నాయకులతో చర్చించి కాంగ్రెస్ పార్టీ కోసం ఎవరైతే కష్టపడి పనిచేస్తున్నారు. మొన్న జరిగినటువంటి శాసనసభ ఎన్నికల్లో మొన్న జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరెవరు ఎంత ప్రభావం చూపించగలిగినారు ఎవరు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ఉపయోగపడ్డారు కాంగ్రెస్ పార్టీకి ఎప్పటినుంచి సేవ చేస్తున్నారు అనేది చర్చించి ప్రతి నియోజకవర్గం నుండి రెండు పేర్లకు తగ్గకుండా ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని అన్నారు. మండల,జిల్లా స్థాయి కమిటీలకు సంబంధించి 15వ తారీకు లోపు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇవాళ అధికారంలో ఉందంటే దానికి ముఖ్య కారణం ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు,కార్యకర్త కష్టమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వల్ల కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉందనీ, మరి ముఖ్యంగా గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని గ్రామస్థాయిలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పెట్టినటువంటి కష్టాలను ఓర్చుకొని దేనికి అదరకుండా బెదరకుండా కష్టపడి గ్రామస్థాయి కార్యకర్తల వల్ల కాంగ్రెస్ పార్టీలో అధికారంలో ఉందని వారిని గౌరవించుకునే బాధ్యత ఉందని అన్నారు. అంతేకాకుండా జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటీ, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏవైతే ఉన్నాయో వాటిని పూర్తిగా సమీక్షించి నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీలను ప్రతిపాదించబోతున్నామని అన్నారు. ఈ కమిటీ అధ్యక్షులకు సంబంధించి జిల్లా కమిటీ అధ్యక్షులకు కనీసం ఐదు సంవత్సరాలు పార్టీలో కష్ట పని చేసిన వారై ఉండాలని, మండల కమిటీ అధ్యక్షులకు కనీసం మూడు సంవత్సరాలు పార్టీలో విధేయతగా ఉండాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన వారినీ 50 శాతానికి తగ్గకుండా అందరికీ సమన్యాయం చేయబోతున్నామని అన్నారు. ప్రజాస్వామ్యంలో యువత ఎంతో కీలకమని ఆనాడే రాజీవ్ గాంధీ 21 ఏళ్ల ఉన్న వయోజన ఓటు హక్కును 18 సంవత్సరాలకు మార్చిన ఘనత కాంగ్రెస్కు ఉందని నేడు అదే సిద్ధాంతాన్ని ఫాలో అవుతున్నామని అన్నారు సంస్థ గత బలోపేతంలో యువతకూ తగు ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్లు తెలిపారు. 12వ తారీకు వరకు జిల్లాలోనే ఉంటానని ఎవరైనా తనని కలవడానికి వీలుగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయ తలుపులు ఎప్పుడు తెరిచి ఉంటాయని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నాయకుడు సంస్థాగత బలోపే దానికి కృషి చేయాలని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మహబూబాబాద్ ఇంచార్జి పోట్ల నాగేశ్వరరావు, ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గ ఇంచార్జి చక్కిలం రాజేశ్వరరావు, వైరా, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి దైదా రవీందర్,అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి పెసర మహిపాల్ రెడ్డి,సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీమతి మట్టా రాగమయి,ఖమ్మం సిటీ కాంగ్రెస్ అద్యక్షులు మహ్మద్ జావేద్, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, టి పి సి సి ప్రధాన కార్యదర్శులు కట్ల రంగారావు,మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, టి పి సి సి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్,జెర్రిపోతుల అంజనీ కుమార్,కార్పొరేటర్ మహ్మద్ రఫీదాబేగం ముస్తఫా తదితర నాయకులు పాల్గొన్నారు.



గురుపూర్ణిమ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి, మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ముఖేష్ ముదిరాజ్, భిక్షపతి చారి లతో కలిసి పలు సాయిబాబా మందిరాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రిటైర్డ్ గురువులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో బిజెపి నేతలు కార్పొరేటర్లు పాల్గొన్నారు శ్రీ కిసరి గోవర్దన్ రెడ్డి, సోమేశ్వర్, రమేష్ ముదిరాజ్, సుధాకర్, ప్రసాద్, భీంరాజ్, నర్సింహా, తిరుపతి రెడ్డి మల్లికార్జున్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు ( బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

## శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామి ఆశ్రమంలో గురు పౌర్ణమి వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, జూలై 10(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం లో గురు పౌర్ణమి వేడుకలను గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకులు శ్రీ శ్రీ శంకరానంద స్వామి ఆధ్వర్యంలో ఆశ్రమంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేక హెూమాలు నిర్వహించారు అన్నపూర్ణేశ్వరి ఆశ్రమాన్ని గ్రీన్ గ్రో విద్యార్థులు సందర్శించడం జరిగింది. విద్యార్థులకు శంకరానంద స్వామి ఆధ్యాత్మిక కథను వివరించారు.తెలుగు భాష గొప్పతనాన్ని చెప్పారు. దర్శనం అనంతరం అన్న ప్రసాద విచారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## రైతులకు ఎరువులు సకాలంలో అందాలి

### అధికారులకు కలెక్టర్ ఆదేశం

**మిర్యాలగూడ, జూలై 10(క్రైమ్ మిర్రర్):** రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని ఎన్డిఆర్ మరియు అవేష్ గోదాంలను ఆమె సందర్శించారు. అక్కడ యూరియా నిల్వలు, సరఫరా పరిస్థితులపై అధికారుల నుండి వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రైతులకు ఎరువులు సకాలంలో, పారదర్శకంగా అందించాలి. ఎలాంటి అక్రమాలు, అవకతవకలకు తావుండకూడదు. గనుక ఎవరు ఆలా ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా వ్యవసాయ అధికారి పి. శ్రవణ్ కుమార్, వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ (ఇన్చార్జ్) ధీరావత్ సైదానాయక్, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నేరెళ్ల జ్యోతి, హెూల్సేల్ డీలర్లు కూడా పాల్గొన్నారు.రైతు బంధువుల సంక్షేమం కోసమే ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఘనంగా అవోపా రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, జూలై 10 (క్రైమ్ మిర్రర్) :** ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. బాచుపల్లి లోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు శంకరుని సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అవోపా కమిటీ సభ్యులు శంకర్ ను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా రాష్ట్ర మహిళా విభాగం కమిటీ ఆధ్వర్యంలో బాచుపల్లి లోని డిజైర్ సొసైటీ వారి అనాధ ఆశ్రమంలో సుమారు 100 మంది పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన శంకర్ కు పిల్లలు అనాధ ఆశ్రమ నిర్వాహకులు, అవోపా మహిళా కమిటీ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .



కార్యక్రమంలో అవోపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కట్ట రవికుమార్ ,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వందనపు శిల్ప , జోన్ సెక్రెటరీ రఘువంశి మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సురేష్, కోశాధికారి సతీష్ సభ్యులు పవన్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

**మిర్యాలగూడ, జూలై 10 (క్రైమ్ మిర్రర్):** మిర్యాలగూడ రైల్వే కాలనీలోని శ్రీ సాయి దత్త ఆశ్రమంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున శ్రీ నాగసాయి, దత్తాత్రేయ విగ్రహాలకు పంచామృతాభిషేకాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉదయం 11 గంటలకు శ్రీ షిరిడి సాయి బాబా పల్లకీ ఉత్సవం వైభవంగా నిర్వహించారు.మధ్యాహ్న హారతి అనంతరం ఐదువేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్యతో పాటు సభ్యులు సోమన్న, జగన్నాథరావు, శ్రీనివాస్ బాబు, జానకిరాముడు, అంజిబాబు, విక్రమ్, రవి కిరణ్, పద్మ, శారద, అరుణ, కళ్యాణి, భవాని, సుకన్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు నియోజకవర్గ ప్రజలకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని హనుమాన్‌పేటలో గల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..తల్లిదండ్రులు శరీర జన్మనిస్తే, గురువులు జ్ఞానాన్ని బోధించి విజయం వైపు నడిపిస్తారు. గురువుల్ని



గౌరవించాలి, ప్రేమించాలి. అప్పుడు మాత్రమే సమాజంలో గుర్తింపు పొందగలుగుతారు అని పేర్కొన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు యడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్నబీమోజు నాగార్జునచారి, పద్మశెట్టి కోటేశ్వరరావు, బీఆర్ఎస్ మహిళా విభాగ అధ్యక్షురాలు పెండ్యాల పద్మ, గౌరు దయాకర్, గంధం సైదులు, ఎలుగబెల్లి నాగరాజు, పదయ్య, మాలావత్ రవీందర్ నాయక్, పాపరావు, బీజేపీ నేతలు చిలుకూరి శ్యామ్, సాంబశివరావు, మురళి చారి, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## పార్ట్‌టైమ్ పేరుతో భారీ మోసాలు

కేపీహెచ్‌బీకాలనీ: ఇంట్లో ఖాళీగా ఉన్నామని ఒకరు.. పనిచేసే ఉద్యోగంతో వచ్చే సంపాదన కుటుంబ పోషణకు సరిపోక మరొకరు%ౌ% ఏదో ఒకటి అదనంగా పనిచేసి మరి కొంత డబ్బు సంపాదించాలని ఇంకొకరు.. ఇలా పార్ట్‌టైమ్ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి వారిని టార్గెట్‌గా చేసుకొని సైబర్‌నేరగాళ్లు పేరున్న కంపెనీల్లో పార్ట్‌టైమ్ ఉద్యోగాలంటూ సోషల్‌మీడియా ద్వారా ప్రకటనలు ఇవ్వడం, సెల్‌ఫోన్లకు మెసేజ్‌లు పంపిస్తూ వారిని బుట్టలో వేస్తూ నిండా ముంచేస్తున్నారు. సైబర్‌నేరగాళ్లు చేసిన ఈ మోసాన్ని తట్టుకోలేక కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీలో నివాసముండే అనూష(27) ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపుతున్నది. పార్ట్‌టైమ్ ఉద్యోగమంటూ ఆమెకు వచ్చిన మెసెజ్‌తో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నది. ఆమె వెయ్యి రూపాయలు పెట్టుడి పెట్టడంతో రూ.7వేలు లాభం అంటూ యాప్‌లో స్ర్కీన్‌పై కనిపించాయి. వాటిని డ్రా చేయడానికి ప్రయత్నిస్తే రాలేదు.. తరువాత తన బంగారాన్ని కుదవపెట్టి మరీ లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టి మోసపోయింది. ఈ మోసాన్ని తట్టుకోలేక ఆమె ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసే భర్త ఇంటికి వచ్చి చూసేసరికి తలుపు తీయకపోవడంతో.. తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లగా అప్పటికే అనూష ఆత్మహత్య చేసుకొని కనిపించింది. ఆన్‌లైన్‌లో పెట్టబడులతో డబ్బులు పోగొట్టుకొని గత కొద్దికాలంగా ఇబ్బందులు పడుతున్నానని, తన చావుకు ఎవరూ బాధ్యులు కాదని సూసైడ్ నోట్లో రాసింది. తండ్రి జోగయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇలా ఆన్‌లైన్ మోసాల బారినపడి మోసపోతున్న బాధితులు తమ కష్టార్జితం నేరగాళ్ల పాలుకావడంతో తట్టుకోలేక ఆత్మహత్యల వైపు చూస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది.

### నిర్వాహకుల వేధింపులు తట్టకోలేక

నేడు సైబర్‌నేరగాళ్లను కట్టడి చేయడంలో తెలంగాణ పోలీసులు చేతులెత్తేశారా? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. మూడేండ్ల కింద అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఇలాంటి ఘటనలు జరిగితే పోలీసులు వెంటనే చర్యలు తీసుకుంటూ సైబర్‌నేరగాళ్లపై ఉక్కుపాదం మోపిన ఘటనలున్నాయి. లోన్‌యాప్‌ల నిర్వాహకుల వేధింపులకు తట్టకోలేక బాధితులు బలవన్మరణం పాల్పడటంతో లోన్‌యాప్‌ల నిర్వాహకులు, కాల్ సెంటర్లు, కార్యాలయాలపై దేశ వ్యాప్తంగా దాడులు చేసి నేరాలను కట్టడి చేశారు. ఒక పక్క నేరస్తుల కట్టడి.. మరో పక్క ప్రజల్లో పేరు.. ఊరు లేని లోన్ యాప్‌ల నుంచి రుణాలు తీసుకోవద్దని అవగాహన కల్పించారు. అంతకు ముందు కలర్ ప్రిడిక్షన్ గేమ్‌తో అమాయకులకు వల వేసి కోట్లను కొల్లగొట్టిన సైబర్‌నేరగాళ్ల ఆటను సైతం తెలంగాణ పోలీసులు కట్టడి చేశారు.

## పారిశుధ్యం పనులపై మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ పర్యవేక్షణ

### వంద రోజుల కార్యాచరణలో భాగంగా 20వ వార్డు పరిశీలన

**మిర్యాలగూడ, జూలై 10 (క్రైమ్ మిర్రర్):** మిర్యాలగూడ పట్టణంలో పారిశుధ్య స్థాయిని మెరుగుపర్చే లక్ష్యంతో మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ గురువారం 20వ వార్డులో పారిశుధ్యం పనులను పరిశీలించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జరుగుతున్న ఈ పర్యవేక్షనలో, కమిషనర్ స్పందనాత్మకంగా స్పందిస్తూ అన్ని వార్డుల్లోనూ పరిశుభ్రత పనులు సమర్థవంతంగా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పట్టణం నిత్యం పరిశుభ్రంగా ఉండేందుకు శానిటరీ సిబ్బంది గట్టి కృషి చేయాలి. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం పారిశుధ్యంపై రాజీ పడే ప్రసక్తే లేదు అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేశీది శేఖర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, హెల్త్ అసిస్టెంట్ కిరణ్, ఇతర సిబ్బంది మౌలానా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

